ఉపాధి పనులపై ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి

మాట్లాడుతున్న శంకర్‌పల్లి ఎంపీడీవో వెంకయ్యగౌడ్

చేవెళ్ల రూరల్, నవంబర్ 13: జాతీయ ఉపాధి హామీ పథకానికి సంబంధించిన పనులపై అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని శంకర్‌పల్లి ఎంపీడీవో వెంకయ్యగౌడ్ అన్నారు. బుధవారం శంకర్‌పల్లి మండల పరిధిలోని మోకిలా పంచాయతీలో ఉపాధి హామీ పథకానికి సంబంధించి గ్రామ సభ నిర్వహించారు. వచ్చే ఏడాది గ్రామాల్లో చేపట్టే పనులపై తీసుకోవాల్సిన చర్యలపై ఎంపీడీవో పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఏపీవో, రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు తోడ్పాటునందించాలి

అదనపు తరగతి గదుల నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ సాత విజయలక్ష్మి

చేవెళ్ల రూరల్, నవంబర్ 13: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలని శంకర్‌పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సాత విజయలక్ష్మీప్రవీణ్‌కుమార్ అన్నారు. శంకర్‌పల్లిలోని మండల పరిషత్ బాలుర పాఠశాలలో జడ్‌ఎఫ్ ప్రైవేట్ లిమిటెడ్, రౌండ్ టేబుల్ ఇండియా 303 సంస్థల ఆర్థిక సౌజన్యంతో అదనపు తరగతి గదుల నిర్మాణానికి బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజ చేశారు. అనంతరం ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటరామి రెడ్డి, కౌన్సిలర్ శ్వేతాపాండు రంగారెడ్డి, ఎంఈవో సయ్యద్ అక్బర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, తహసీల్దార్ సురేందర్, బాలికల కాంప్లెక్స్ హెచ్‌ఎం వేదశ్రీ, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ శోభ రాణి, బాలుర పాఠశాల హెచ్‌ఎంపదయశ్రీ, ఉపాధ్యాయులు సుజేందర్, తెహ్రాలీ, శ్రీనివాస్, పాఠశాల సిబ్బంది, జడ్‌ఎఫ్ ప్రైవేట్ లిమిటెడ్, రౌండ్ టేబుల్ ఇండియా 303 సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

సెలవు రోజుల్లో సమగ్ర కుటుంబ సర్వేను ఆపాలి

నూతన కమిటీ సభ్యులతో టీపీయూఎస్ జిల్లా అధ్యక్షుడు కాశీరావు

కడ్తాల్, నవంబర్ 13: సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొంటున్న ఉపాధ్యాయులకు సమస్యలు రాకుండా చూడాలని, సెలవు రోజుల్లో సర్వే నిర్వహించకుండా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని టీపీయూఎస్ జిల్లా అధ్యక్షుడు కోట్ల కాశీరావు కోరారు. బుధవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో నిర్వహించిన టీపీయూఎస్ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టీపీయూఎస్ మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా సంతోశ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా మల్లికార్జున్, గౌరవాధ్యక్షుడిగా భాస్కర్, మహిళా అధ్యక్షురాలిగా గౌరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను సన్మానించారు. ఈ సందర్భంగా కాశీరావు మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో ఉపాధ్యాయులు పాలుపంచుకుంటున్నారని, సెలవు దినాల్లో సర్వేకు విశ్రాంతి ఇవ్వాలని ప్రభుత్వానికి ఆయన విన్నవించారు. కార్యక్రమంలో జిల్లా మహిళా ప్రముఖ్ సుమరంజిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి
- పలు చెరువుల్లో చేపపిల్లల విడుదల
- కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

రాంపూర్‌లోని పూర్యారావు చెరువులో చేప పిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, అధికారులు

కడ్తాల్, నవంబర్ 13: మత్స్యకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్, తలకొండపల్లి, చంద్రదన చెరువులో, మత్స్యశాఖ జిల్లా అధికారి పూర్ణిమతో కలిసి ఆయన చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మత్స్యకారులు ఆర్థికంగా బలపడేందుకు ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేస్తున్నదని తెలిపారు. మండల పరిధిలోని 128చెరువులు, కుంటల్లో 4.68 లక్షల చేప పిల్లలను వదులుతున్నట్లు ఏడీ పూర్ణిమ తెలిపారు. అనంతరం రాంపూర్‌లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్నదాతలు పండించిన ప్రతి గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కేశవరెడ్డి, ఎఫ్‌సీఎస్ చైర్మన్లు యాదగిరి, వెంకటయ్య, రమేశ్, కిసాన్ సెల్ రాష్ట్ర నాయకుడు మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ బ్లాక్, మండల పార్టీ అధ్యక్షులు నర్సింహ, ప్రభాకర్‌రెడ్డి, తహసీల్దార్ నాగార్జున, మాజీ సర్పంచ్‌లు శ్యాం సుందర్‌రెడ్డి, కుమార్, మాజీ ఎంపీటీసీలు యాదయ్య, వెంకటయ్య, పీఏసీఎస్ డైరెక్టర్లు నయీమోద్దీన్, రఘువర్ధన్‌రెడ్డి, రాఘవేందర్, నాయకులు వెంకట్‌రెడ్డి, అంజయ్యగుప్తా, కృష్ణారెడ్డి, కృష్ణ, తిరుపతిరెడ్డి, హరిమోహన్‌రెడ్డి, మత్స్యశాఖ ఎఫ్‌ఏ అంబేద్కర్, ఫిషర్‌మెన్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

కోఆపరేటివ్ బ్యాంకు ఆవరణలో..

మాడ్గుల : మండల పరిధిలోని కోఆపరేటివ్ బ్యాంకు ఆవరణలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో చైర్మన్ తిరుమల్‌రెడ్డి, డైరెక్టర్లు రాజావర్ధన్‌రెడ్డి, ఏవో అరుణ కుమారి, ఎంపీడీవో పద్మావతి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డీసీసీబీ అభివృద్ధికి ప్రణాళికలు

డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తాకు అవార్డులు అందజేస్తున్న నాబార్డ్ అధికారులు

కడ్తాల్, నవంబర్ 13: డీసీసీబీ అభివృద్ధికి నాబార్డు అధికారులు విలువైన సలహాలు, సూచనలు అందించారని డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్ గుప్తా అన్నారు. తమిళనాడులోని మధురై పట్టణంలో జాతీయ నాబార్డు అధికారుల ఆధ్వర్యంలో, దేశంలోని పలు రాష్ట్రాలకు చెందిన డీసీసీబీ చైర్మన్లకు, డైరెక్టర్లకు నిర్వహించిన శిక్షణ తరగతులు బుధవారం ముగిశాయి. శిక్షణ తరగతుల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుండి చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, డైరెక్టర్లు వెంకటేశ్‌గుప్తా, భూపాల్‌రావు, రంగారెడ్డి పాల్గొన్నారు. ముగింపు సమావేశంలో జాతీయ నాబార్డు డెవలప్‌మెంట్ అధికారులు భూపేందర్‌సింగ్, ఉడిత్ ఆగర్వాల్ చేతుల మీదుగా అవార్డులు, శిక్షణ తరగతులకు సంబంధించిన పత్రాలను అందుకున్నట్లు వెంకటేశ్‌గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీసీసీబీ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై నాబార్డ్ అధికారులు సలహాలు ఇచ్చారని తెలిపారు. సైబర్ క్రైం నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారని తెలిపారు. ఆర్బీఐ నిబంధనల మేరకు బ్యాంకింగ్ సేవలు, యూపీఐ, గూగుల్ పే, ఫోన్ పే లాంటి సేవలను, పాలమూరు డీసీసీబీలో అందుబాటులోకి తీసుకు రావడంతో నాబార్డ్ అధికారులు అవార్డులు అందజేశారని వివరించారు.

విద్యార్థులకు చేయూతనందించాలి

వాటర్ ప్యూరిఫైర్‌ను ప్రారంభిస్తున్న కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ అయిలయ్య

తుర్కయాంజాల్, నవంబర్ 13: ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చేయూతనిస్తే మంచి ఫలితాలు సాధిస్తారని మున్సిపల్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కోశికె అయిలయ్య అన్నా రు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని కమ్మగూడ శ్రీశ్రీ నగర్ కాలనీలో ఉన్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల తాగు నీటి కష్టాలను తొలగించేందుకు వాటర్ ప్యూరిఫైర్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రైవేట్‌కు దీటుగా ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ డీఈ భిక్షపతి, ఉపాధ్యాయుడు తావు నా యక్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మహలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల విద్యార్థులకు బూట్ల పంపిణీ

తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని కొహెడ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కొహెడకు చెందిన హరినాథ్ గౌడ్, జగన్‌మోహన్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి బూట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషి

సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్లటౌన్, నవంబర్ 13: నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. బుధవారం చేవెళ్లలో వేస్తున్న సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే నాయకులతో కలిసి ప్రారంభించారు. అలాగే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని 99 మంది లబ్ధిదారులకు రూ.43.37లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ మాలతీకృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ బండారి శైలజాఆగిరెడ్డి, చేవెళ్ల, ముడిమ్యాల పీఏసీఎస్ చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పెంటయ్య, వైస్ చైర్మన్ రాములు, మాజీ వైస్ చైర్మన్ గిరిదర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు రా ములు, వసంతం, ముడిమ్యాల మాజీ స ర్పంచ్ ప్రభాకర్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, దయాకర్ తదితరులు ఉన్నారు.

సేవాలాల్ మార్గంలో నడుద్దాం

ఖాజీగూడ తండలో సేవాలాల్ గుడి ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కొత్తూరు, నవంబర్ 13: లంబాడాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహరాజ్ మార్గంలో నడువాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కొత్తూరు మండలంలోని ఖాజీగూడ తండాలో దుర్గామాత, సేవాలాల్ మహరాజ్ ఆలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో గురువా రం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సేవాలాల్ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి, శేఖర్ రెడ్డి, కిషన్‌నాయక్, ప్రభాకర్, యాద య్య, కృష్ణ, సురేశ్‌గౌడ్, రాజూనాయక్, లక్ష్మణ్ నాయక్, దశరథ్ నాయక్ పాల్గొన్నారు.

రాగ్యాతండాలో...

మండల పరిధిలోని రాగ్యా తండాలో లలితాంబికా దేవి ఆలయం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లలితాంబికా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామస్తులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, అంబటి ప్రభాకర్, రాజు నాయక్, లక్ష్మణ్ నాయక్, రవి నాయక్, దశరథ్ నాయక్ పాల్గొన్నారు.

రాజగోపురం నిర్మాణానికి రావాలని ఆహ్వానం

షాద్‌నగర్‌టౌన్: మున్సిపాలిటీలోని శివమారుతిగీతా అయ్యప్ప మందిరం అభివృద్ధిలో భాగంగా ఈ నెల 18న నిర్వహించనున్న ఆలయ రాజగోపురం నిర్మాణానికి రావాలని బుధవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు లష్కర్ ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి నందీశ్వర్, కోశాధికారి కృష్ణయ్య, అర్చకుడు రవిశర్మ రాజగోపుర నమూనాను అందజేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న అభివృద్ధి కమిటీ సభ్యులను అభినందించారు.

జాతర ఉత్సవాలకు ఎల్ ఈడీ లైట్లు అందజేత

ఆలయ కమిటీ నిర్వాహకులకు ఎల్‌ఈడీ లైట్లను అందజేస్తున్న ట్రస్ట్ సభ్యులు

మంచాల, నవంబర్ 13: మండల పరిధిలోని ఆరుట్ల శివారులో ఉన్న బుగ్గ రామలింగేశ్వర స్వామి జాతర ఈ నెల 15 నుంచి ప్రారంభం కానున్నది. ఈ సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాల్లో ఉన్న స్తంభాలకు బిగించేందకు కొహెడ రమాదేవి మెమోరియల్ ట్రస్ట్, స్ట్రీట్‌కాస్‌కు చెందిన శ్యామల సిరివర్ధన్‌రెడ్డి, శుశ్రుతారెడ్డి 30 ఎల్‌ఈడీ లైట్లను బుధవారం ఆలయ కమిటీ నిర్వాహకులకు అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే తనయుడు అభిషేక్‌రెడ్డి, నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్, దాసు, భాషయ్య, రమేశ్, బుగ్గరాములు, సురేశ్, రాజూగౌడ్, రమణారెడ్డి పాల్గొన్నారు.

నూతన వధువుకు పుస్తె మెట్టెలు అందజేత

పుస్తె మెట్టెలు అందజేస్తున్న రావులపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్

చేవెళ్ల రూరల్, నవంబర్ 13: మండల పరిధిలోని రావులపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గ్రామానికి చెందిన మణెమ్మ, మల్లేశ్‌ల కుమార్తె సునీత వివాహానికి పుస్తెమెట్టెలు అందజేశారు. బుధవారం సునీత తల్లిదండ్రులకు పుస్తెమట్టెలు అందజేసి పెండ్లి కూతురిని ఆశీర్వదించారు.

పదో తరగతి విద్యార్థులకు స్నాక్స్ అందజేత

విద్యార్థినులకు స్నాక్స్ అందజేస్తున్న ఉపాధ్యాయుడు పరమేశ్

ఇబ్రహీంపట్నంరూరల్, నవంబర్ 13: పదో తరగతి విద్యార్థులకు సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు వర్కాల పరమేశ్ ఇబ్రహీంపట్నం బాలికల ఉన్నత పాఠశాలలో వంద మంది విద్యార్థులకు స్నాక్స్, బిస్కెట్ ప్యాకెట్లు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లావణ్య, మండల ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యాయులు గిరిజ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ నాయకుడు జంగయ్య

చేవెళ్లటౌన్, నవంబర్ 13: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జంగయ్య డిమాండ్ చేశారు. బుధవారం చేవెళ్లలోని అంబేద్కర్ భవనంలో సీపీఐ మండల కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతు భరోసా కింద ఎకరానికి రూ.15వేలు ఇస్తామని ఇచ్చిన అమలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. సీపీఐ శతజయంతి వేడుకలను నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించాలని సూచించారు. కార్యకమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రభులింగం, మండల మహిళా అధ్యక్షురాలు మంజుల, నాయకులు అంజయ్య, మగ్బుల్, కృష్ణ గౌడ్, లలిత, సత్యనారాయణ, యాదగిరి, శ్రీనివాస్, యాదయ్య, గ్రామ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

యాచారం, నవంబర్ 13: చెట్ల కొమ్మల తొలగింపు, విద్యుత్ మరమత్తుల దృష్ట్యా మండల పరిధిలోని 11కేవీ యాచారం టౌన్ ఫీడర్, 11కేవీ మాల్ టౌన్ ఫీడర్ల పరిధిలోని వ్యవసాయ ప్రాంతాలు, పరిశ్రమలకు గురువారం ఉదయం 11నుంచి 4.30 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపి వేయనున్నట్లు ఆ శాఖ అధికారులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు, రైతులు సహకరించాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

ఇబ్రహీంపట్నంరూరల్, నవంబర్ 13 : రోడ్డుప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటనఇబ్రహీంపట్నం పోలీసుస్టేషన్ పరిధిలోని సాగర్‌రహదారిపై జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు.. బత్తుల వెంకటేశ్ ఇబ్రహీంపట్నం నుంచి ఖానాపూర్ వైపు తన బైకుపై వెళ్తున్నాడు. మార్గమధ్యలో రాంగ్‌రూట్‌లో వస్తున్న లారీడ్రైవర్ బైక్‌పై వెళ్తున్న వ్యక్తిని ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే వెంకటేశ్‌ను ప్రైవేట్ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ సత్యనారాయణ తెలిపారు.

అన్నారంలో చోరీ

షాద్‌నగర్, నవంబర్ 13: తాళం వేసి ఉన్న ఓ ఇంట్లో చోరీ జరిగింది. ఈ ఘటన ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని అన్నారంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన లక్ష్మమ్మ కిరాణ షాపు ద్వారా ఉపాధి పొందుతున్నది. నాలుగు రోజుల క్రితం బంధువుల ఇంట్లో శుభకార్యం ఉండడంతో బూర్గుల గ్రామానికి వెళ్లి బుధవారం ఇంటికి వచ్చింది. తాళం తీసి ఇంట్లోకి వెళ్లి చూడగా ఇంట్లో ఉన్న సుమారు రూ.6 లక్షల నగదు కనిపించలేదు. గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారని బాధితురాలు షాద్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

రూ.6లక్షలతో అంగన్‌వాడీ భవనం

పెద్దఅంబర్‌పేట, నవంబర్ 13: పెద్దఅంబర్‌పేట ఆరో వార్డులోని అంగన్‌వాడీ భవనాన్ని పూర్తి చేసేందుకు రూ.6 లక్షల నిధులతో చేపడుతున్న పనులను బుధవారం కౌన్సిలర్ పసుల రాజేందర్ ప్రారంభించారు. నెల రోజుల్లో అంగన్‌వాడీ భవనం పనులను పూర్తి చేసి, అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. పనులు సకాలంలో పూర్తి చేయాలని, నాణ్యతగా చేపట్టాలని సూచించారు. ఆయన వెంట పలువురు నాయకులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

బాధితుడికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేస్తున్న కేఎన్‌ఆర్ సేవా దళం అధ్యక్షుడు మెకానిక్ బాబా

ఆమనగల్లు, నవంబర్ 13: మున్సిపాలిటీ పరిధిలోని జంగారెడ్డిపల్లికి చెందిన జంతుక ఎల్లయ్యకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో రూ.60 వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కు మంజూరైంది. ఆ చెక్కును బుధవారం బాధితుడికి ఆమనగల్లులో ఎమ్మెల్యే తరపున కేఎన్‌ఆర్ సేవా దళం అధ్యక్షుడు మెకానిక్ బాబా అందజేశారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌యూఐ జిల్లా కార్యదర్శి ఫరీద్, పెయింటర్ సంఘం అధ్యక్షుడు మహేశ్, నాయకులు కొండల్, శ్రీనివాస్, శ్రీను, నరేశ్, రమేశ్, జంతుక శ్రీకాంత్ ఉన్నారు.

పామెనలో పశువైద్య శిబిరం

పశువులకు చికిత్సలు నిర్వహిస్తున్న పశువైద్యాధికారి డాక్టర్ శిరీష

చేవెళ్ల రూరల్, నవంబర్ 13: మండల పరిధిలోని పామెనలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం పశువులకు నట్టల నివారణ మందులు, చూడి పరీక్షలు, గర్భకోశ వ్యాధి చికిత్సలు నిర్వహించారు. కార్యక్రమంలో చేవెళ్ల పశువైద్యాధికారి డాక్టర్ శిరీష, తెలంగాణ పశుగణాభివృద్ధి సంస్థ వైద్యురాలు జయసుధ, వైద్య సిబ్బంది, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వే

షాద్‌నగర్‌టౌన్ : సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ వెంకన్న

షాద్‌నగర్‌టౌన్, నవంబర్ 13: షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలో సమగ్ర కుటుంబ సర్వే కొనసాగుతున్నది. పట్టణంలో ఎన్యూమరేటర్లు చేస్తున్న సర్వేను బుధవారం మున్సిపల్ కమిషనర్ వెంకన్న పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్యూమరేటర్లకు ఆయన పలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు.

సమగ్ర సర్వేను పక్కాగా చేపట్టాలి

యాచారం : సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పక్కాగా చేపట్టాలని ఎంపీడీవో నరేందర్‌రెడ్డి సూచించారు. మండల పరిధిలోని తులేఖుర్దు, ధర్మన్నగూడ, అయ్యవారిగూడ గ్రామాల్లో కొనసాగుతున్న సర్వేను ఆయన పరిశీలించారు. సర్వే నిర్వహిస్తున్న సిబ్బందికి తగిన సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్వే కోసం వస్తున్న ఎన్యూమరేటర్లకు ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లు, సిబ్బంది ఉన్నారు.

అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేదు

మొయినాబాద్, నవంబర్ 13: ప్రజలు... అన్నదాతల పక్షాన ఉండి ఉద్యమాలు చేస్తున్న నేతలను అక్రమంగా అరెస్టు చేసి అన్నదాతలను భయాందోళనకు గురి చేస్తే ఉద్యమాలు ఆగవని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కొంపల్లి అనంతరెడ్డి అన్నారు. కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఆయన బుధవారం తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపు దిశగా మొండి వైఖరిని అవలంబిస్తూ అన్నదాతల నుంచి అక్రమంగా భూములు లాక్కొని వారిని ఆగ్రహానికి గురి చేసిందని చెప్పారు. ఇప్పటికైనా సీఎం రేవంత్‌రెడ్డి అక్రమంగా భూములు తీసుకొని సొంత నియోజకవర్గంలోని రైతుల నోట్లో మట్టి కొట్టవద్దన్నారు. వారి ఉసురు ఊరికే పోదన్నారు.

లలితాంబికా ఆలయానికి రూ.25 వేల విరాళం

ఆలయ కమిటీ సభ్యులకు విరాళం అందజేస్తున్న మాజీ జడ్పీటీసీ శ్రీలతాసత్యనారాయణ దంపతులు

కొత్తూరు, నవంబర్ 13: రాగ్యా తండాలోని లలితాంబికా దేవి ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపనకు మాజీ జడ్పీటీసీ శ్రీలతాసత్యనారాయణ దంపతులు రూ.25 వేల విరాళం అందజేశారు. బుధవారం రాగ్యాతండా, ఖాజీగూడ తండాల్లోని విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలకు వారు హాజరయ్యారు. జడ్పీటీసీ శ్రీలత సత్యనారాయణ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా గూడూరు శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ దంపతులను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేస్తున్న శివమాలధారణ భక్తులు

ఆమనగల్లు, నవంబర్ 13: ఆమనగల్లుకు చెందిన ఇందూరి మహేశ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న శివ మాలధారణ భక్తులు రూ.22వేలు బుధవారం మృతుడి తల్లిదండ్రులకు అందజేశారు. కార్యక్రమంలో సహారా శీను, సాయిలు, నాగిళ్ల శీను, నాగిళ్ల జగన్, అశోక్, గుండ్రాతి కుమార్ గౌడ్, వెంకటేశ్, ప్రశాంత్, శీను, దుర్గాప్రసాద్, దేవరాజు, రాజశేఖర్, సత్యం, నరేశ్, బాలు, శివ, మహేశ్, మహేందర్, గణేశ్, యాదయ్య, అమర్, కృష్ణ, అశోక్, వెంకటేశ్, శ్రీను, శివ పాల్గొన్నారు.

మండలాన్ని సాధించే వరకు పోరాటం ఆగదు

దీక్షలో కూర్చున్న నాయకులు, గ్రామస్తులు

కడ్తాల్, నవంబర్ 13: గట్టుఇప్పలపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేసే వరకు పోరాటం ఆగదని జేఏసీ నాయకులు అన్నారు. తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ, గ్రామస్తులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. బుధవారం చేపట్టిన దీక్షలో ఎల్లయ్య, నారాయ్య, శేషనాయక్, రాజునాయక్, యాదగిరి, సురేశ్, వెంకటయ్య కూర్చున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో నాయకులు ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ అశోక్ గౌడ్, వైస్ చైర్మన్ శరత్‌చంద్ర, నాయకులు ఆంజనేయులుగౌడ్, రత్నయ్య, అంజయ్య, మోహన్, రామచంద్రయ్య, రామస్వామి, అంజయ్య, సురేశ్, రాజశేఖర్ పాల్గొన్నారు.

పాఠశాల గ్రంథాలయానికి పుస్తకాలు అందజేత

పాఠశాల గ్రంథాలయానికి పుస్తకాలు అందజేస్తున్న కావ్యాకృష్ణగౌడ్ తదితరులు

చేవెళ్ల రూరల్, నవంబర్ 13 : చేవెళ్ల మండల పరిధి కందవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల గ్రంథాలయానికి మాజీ ఉపసర్పంచ్ కావ్యాకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో జాయ్ ఆఫ్ రీడింగ్ సంస్థ సహకారంతో రూ.20 వేల విలువ చేసే పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు లోవ లక్ష్మి, విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో జాయ్ ఆఫ్ రీడింగ్ సంస్థ నిర్వాహకులు హరిణి, ఉపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి, రజిని, దర్శన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.